ఉత్తేజిత దినపత్రిక



# పేదోడు గొంతును ఎమ్మిగనూరు నియోజకవర్గ నుండి ఢిల్లీకి పరిచయం చేపించే విధంగా

**పేదోడు గొంతును ఎమ్మిగనూరు నియోజకవర్గ నుండి ఢిల్లీకి పరిచయం చేపించే విధంగా, సినీ పరిశ్రమంలాగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడవ పాట విడుదల ,విజయవంతం చేసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులకు రుణపడి ఉంటానని జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు అక్టోబర్ 30 గురువారం**

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం, ఎమ్మిగనూరు టౌన్ నందు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడవ పాట "ఉప్పొంగే సంద్రంలాగా ఉదయించే సూర్యుడులాగా" అనే మూడవ పాటను ఆనాధ పిల్లలు చేతులు మీద సినీ పరిశ్రమమును తలపించే విధంగా విడుదల చేయడం జరిగింది. అంతకంటే ముందు పెద్ద పార్క్ నుండి అంబేద్కర్ విగ్రహం వయా సోమప్ప సర్కిల్ వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా భారీ ఎత్తున ర్యాలీని నల్ల కండవులతో కదం తొక్కి,జై భీమ్ ఎమ్మార్పీఎస్ జెండా ఎమ్మిగనూరు టౌన్ ను అబ్బుర పరిచే విధంగా రెపరెపలాడించడం జరిగింది. ఈ పాటను ఇంత ఘనంగా ఎందుకు చేశామంటే మూలన పడిన పేదోడు గొంతును ఆధిపత్య కులాలు అంటరానితనం వాడని గొంతును నొక్కుతుంటే ఈ పేదోడు గొంత మధ్యలో ఆగకూడదని , మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలని అంబేద్కర్ పలికిన మాటను స్ఫూర్తి తీసుకొని కులవివక్షత, అంటరానితనం పోతుందని ఈ పాట పాడించడం జరిగింది. సూపర్ డూపర్ హిట్ తో అఖండ విజయం సాధించిన ఈ పాటను ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు అంకితం. జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడవ పాట ఇంతటి ఘనవిజయం సాధించిందంటే జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్





ప్రెసిడెంట్ సప్పోగు ప్రశాంత్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మాదిగరత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ సుమాల,నందవరం మండల అధ్యక్షులు చింపిరి చిన్నపోతప్ప నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు మడ్డి గుంటెప్ప, ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు ఎమ్మిగనూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సంధ్యపోగు హనుమంతు మాదిగలు సారథ్యంలో..... ఎమ్మిగనూరు టౌన్ శాంతినగర్, ఎంబి చర్చ్ కాలనీవారు పెద్ద ఎత్తున యువత

నందవరం మండలం పెద్ద ఎత్తున దళితులు పూలచింత,మాచాపురం, కనకవీడు,హాలహర్వి, నందవరం టౌన్, గురుజాల. గోనెగండ్ల మండలం ఐరన్ బండ, యనగండ్ల,పుట్టపాశం,కులుమాల గోనెగండ్ల టౌన్. ఎమ్మిగనూరు మండలం గార్లదిన్నె, సోగనూర్, కలుగొట్ల, కందనాతి, కడివిల్ల,బనవాసి.మంత్రాలయం మండలం సూగూరు,వి.తిమ్మాపురం, వగరూరు,మంత్రాలయం టౌన్, చట్నాహళ్లి, సౌటిపల్లి, ఆదోని మండలం కపిటి గ్రామాల జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాను.

ఉద్యమాభినందనలతో

జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ బిటెక్.,

# న్యూ ఎస్సీ కాలనీలో మరుగుదొడ్ల శుభ్రత కార్యక్రమం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 30 గురువారం పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ మహిళల కోరిక మేరకు, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం, ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ కదిరికోట శాలెం గారి పర్యవేక్షణలో కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రం చేయించే కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ సిబ్బంది సహాయంతో మరుగుదొడ్ల చుట్టుపక్కల ఉన్న కలుపు మొక్కలను తొలగించడం, చెత్తను సేకరించి శుభ్రత పనులు నిర్వహించడం జరిగింది.కాలనీ మహిళలు ఈ చర్య పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తమ అభ్యర్థనకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారికి, అలాగే ప్రత్యక్షంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కదిరికోట శాలెం గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణలో ఎమ్మిగనూరు పట్టణ 28వ వార్డు కౌన్సిలర్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి ముందంజ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 30 గురువారం పట్టణంలోని 28వ వార్డు పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారి ఆదేశాల మేరకు వైయస్ఆర్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 28వ వార్డు కౌన్సిలర్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి గారి మరియు తనయుడు పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు గారి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తయింది. బి

తమ వార్డుకు కేటాయించిన సంతకాల సేకరణను పూర్తి చేసిన అనంతరం 28వ వార్డు కౌన్సిలర్ బోయ బజారి గారి తనయుడు పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు సంతకాలు సేకరించిన పుస్తకాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేషప్ప గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, రామచంద్ర, మేటివలి భాష, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 30.**

తిరుమల శ్రీవారి ఆలయంలో కారీక్త మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు గురువారం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు.



ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కళ్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు.

శ్రీవారి పుష్పయాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

# మహాయాగం ....మన అదృష్టం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 30 గురువారం పట్టణం వీవర్స్ కాలనీ ప్లే గ్రౌండ్లో రేపటి నుండి నవంబర్ 14 వ తేదీ వరకు 15 రోజుల పాటు శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ మనం కని విని ఎరుగని మాహాయాగం చేస్తున్నారు. మనం ఇటువంటి యాగం మున్ముందు చూడడం కూడా కష్టమే. వేదాలలో యజ్ఞ యాగాదులు పరమ పవిత్రమైన దైవ కార్యం. కోట్లలో ఖర్చు అయ్యే ఇటువంటి యాగం చేయడానికి స్వామీజీ మన ఊరిని ఎంచుకోవడం మన ప్రాంత అదృష్టం. విశ్వశాంతి కోసం చేసే ఇటువంటి యాగ యజ్ఞాలు వేదకాలం నుండి ఇప్పటివరకు కొందరు మహానుభావుల సంకల్పంతో జరుగుతూనే ఉన్నాయి. ఎక్కడో జరిగితే మన ప్రాంత ప్రజలు చూడడం, పాల్గొనడం మనం ఊహించలేము. వేద సంస్కృతి సాంప్రదాయం లో జరిగే ఈ యాగం మీరే కాకుండా మీ పిల్లలకు కూడా దర్శనం చేయించి మన సనాతన హిందూ ధర్మాన్ని సంస్కృతి సాంప్రదాయాన్ని పరిచయం చేసి స్ఫూర్తి పొందేవిధంగా చేయండి. దాతలు ఇచ్చే కానుక గురుదక్షిణగా భావించండి. సేవ చేయాలనుకొన్నావారు స్వామీజీ ఇచ్చిన బాధ్యతలు నిర్వహించండి. ఇది మన ప్రాంత ప్రజలకు దొరికిన మహా అదృష్టంగా భావించి 15 రోజుల యాగ కార్యక్రమం లో పాల్గొనండి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# దోర్నాలశ్రీశైలంలోవసతి సముదాయం డార్మెంటరీ నిర్మించాలనిటీటీడీఈవో అనిల్ సింగాల్ కువినత పత్రం

**ఉత్తేజిత ( పెద్ద దోర్నాల ప్రతినిధి) అక్టోబర్ 30**



తేదీనప్రకాశంజిల్లాపెద్దదోర్నాల మండలందోర్నాల శ్రీశైలంలోభక్తులు యాత్రికులకొరకువసతి సముదాయము డార్మెంటరీ నిర్మించాలని,శ్రీశైలంలోటీటీడీ వసతిసముదాయాన్ని నిర్మించాలనితిరుమల తిరుపతిదేవస్థానంఈవోఅనిల్ సింగాల్ కుశ్రీశైలంచైర్మన్ పోతుగుంటరమేష్ నాయుడుగురువారము తిరుమల తిరుపతి ఈవో అనిల్ సింఘాల్ ను తమ కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిసి స్వామివారికి వస్త్రము ప్రసాదము అందజేయడంజరిగింది. దోర్నాలవద్ద భక్తులకు యాత్రికులకోసంతిరుమల తిరుపతిద్వారాఒకవసతి సముదాయము,డార్మెంటరీ నిర్మించాలని,శ్రీశైలంలో టీటీడీవసతి సముదాయాన్ని నిర్మించాలనివినతపత్రం అందజేయడంజరిగింది. వెంటనేసానుకూలంగా స్పందించినఈవోఅనిల్ సింఘాల్ చేస్తామని చెప్పడంజరిగింది. టీటీడీ తరపునటీటీడీబోర్డుమెంబర్ భాను ప్రకాశ్రెడ్డినివెళ్లి దోర్నాల్లోఎన్నిగదులు అవసరముచెప్పమని వారికిచెప్పడంజరిగింది. టిటిడిపాలకమండలి సభ్యుడుభానుప్రకాష్ రెడ్డి పదిరోజుల్లోశ్రీశైలం దర్శనానికి వచ్చివసతిసముదాయాల గురించిపరిశీలించిఈవోకు పూర్తిస్థాయిలోనివేదిక అందజేస్తామనిచెప్పడం జరిగింది. ఈసందర్భంగాశ్రీశైల దేవస్థానంధర్మకర్తల్లి మండలిచైర్మన్ పోతు గుంటరమేష్ నాయుడు మాట్లాడుతూవిన్నతపత్రం ఇచ్చిఅడిగినవెంటనే టీటీడీఈవో సానుకూలంగాస్పందించి కచ్చితంగావసతిగదుల సముదాయంనిర్మిస్తామని చెప్పినందుకుఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఈవోతో పాటుటీటీడీధర్మకర్తల్లి మండలిసభ్యుడుభాను ప్రకాష్ రెడ్డిపాల్గొన్నారు. ఈ విషయాన్నిప్రకాశం జిల్లాబిజెపిపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శితంగిరాల అశోక్ రెడ్డి వసతిగదుల సముదాయము నిర్మించేందుకుఅనుమతి ఇచ్చినందుకుటీటీడీ ఈవోకుశ్రీశైలంచైర్మన్ పోతు గుంటరమేష్ నాయుడుకుకృతజ్ఞతలు తెలిపారు. ఈవిషయాన్ని విలేకరుల సమావేశంలో ఆనందంవ్యక్తంచేశారు.

# మెంథా తుఫాన్ తోపంట నష్టపోయినఎడవల్లి రైతులు- ప్రభుత్వం ఆదుకోవాలి

**ఉత్తేజిత (పెద్ద దోర్నాల ప్రతినిధి) అక్టోబర్ 30 వ తేదీన**



ప్రకాశం జిల్లాదోర్నాల మండలం వెలుగొండ ప్రాజెక్టుఫీడర్ కెనాల్ కట్ట తెగియడవల్లిగ్రామంలోని పంటపొలాల్లోకిచేరిన వరద నీరుపంట పొలలోవరదనీటితొ పూర్తిగా మునిగిపోయాయి. యడవల్లి గ్రామసర్పంచ్ యేర్వ మల్లి కార్జునరెడ్డి ప్రజలను రైతులని అప్రమత్తంచేస్తూవరద ప్రభావితతగ్గిన అనంతరం అధికారులతోసమీక్షించి నష్టపోయినపంటపొలాల రైతులకునష్టపరిహారము ప్రభుత్వంరైతులకు అందించాలని యడవల్లి గ్రామ సర్పంచిఏరువ మల్లికార్జున్ రెడ్డి అధికారులనుకోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పాపయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలు మధ్య దళారులు దోపిడి

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి.**




**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 30 :**

రైతులు కష్టపడి పండించినమొక్కజొన్న పంటను మధ్య దళారులు తోపిడి చేస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గురువారం మిరుతూరు మండల కేంద్రంలోని మొక్కజొన్నలను సిపిఎం పార్టీ నాయకులు పి ఓబులేసు, కే లింగస్వామి, ఎస్ ఉస్మాన్ భాష గ్రామ రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను రూ 24 వందలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతులు విస్తారంగా మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగిందని ఎకరాకు రూ 35వేలు పెట్టుబడి పెట్టి పంట పండించారు, కౌలు రైతులు ఎకర కు రూ 20వేలకు భూమి కౌలుకు తీసుకొని సాగు చేసి మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వ్యాపారస్తులకు, మధ్యదలారుల దోపిడీకి వదిలిపెట్టి ప్రభుత్వం చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు, మొక్కజొన్న కోతలు 20 రోజులు అయినా మండల కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు.

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వారు ఆరోపించారు, మొక్కజొన్న పంటను మధ్యతళారులు రూ 1700 వేలకు అడిగి దిక్కు లేదని వారు ఆరోపించారు, ఈ కార్యక్రమంలో రైతులు కే రాధాకృష్ణారెడ్డి ,బి చిన్న వెంకటేశ్వర్లు, సుజ్ఞానం, గోవిందు, నాగేశ్వరరావు ,రాముడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# జయన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 30 గురువారం లిపట్టణంలోని 17వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మీ, కాంట్రాక్టర్ జయన్నల కుమారుడు రామాంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే జయన్న అమ్మ కూడా మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 17వ వారులోని జయన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారుడు మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రామాంజనేయులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నవాడని, చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఎల్‌పీజీ గ్యాస్ కేవైసీ ఆన్‌లైన్‌లోనే చేసుకోవచ్చు..



తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి స్కీంలో భాగంగా రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి ఇంకా ఎలాంటి గైడ్‌లైన్స్ విడుదల చేయలేదు. అయితే.. కేవైసీ పూర్తి చేసేందుకు.. గ్యాస్ ఏజెన్సీల దగ్గర జనం క్యూ కడుతున్నారు. అయితే ఇది ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయొచ్చు.

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ రూ. 500కే ఇస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికపై పౌర సరఫరాల శాఖ.. ప్రభుత్వానికి తాజా ప్రతిపాదనలు అందించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్నోళ్లనే ఈ స్కీం లబ్ధిదారుగా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. సిలిండర్ల దుర్వినియోగం కాకుండా.. లబ్ధిదారుల బయోమెట్రిక్ తీసుకోవాలనే నిబంధనల్ని కూడా ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ఇప్పటికే చాలా మంది కేవైసీ చేసుకునేందుకు గ్యాస్ కంపెనీల ముందు క్యూ కడుతున్నారు.

వాస్తవానికి తెలంగాణ సర్కార్.. ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. కాంగ్రెస్.. 6 గ్యారంటీలకు రేషన్ కార్డు ప్రాతిపదికగా ఉంటుందని ప్రకటించింది ప్రభుత్వం. గ్యాస్ సిలిండర్ గ్యారెంటీకి సంబంధించి.. ఎలాంటి నిబంధనలు ప్రకటించకపోయనప్పటికీ.. తమకు ఈ స్కీం ఎక్కడ వర్తించకుండా పోతుందేమోనని ప్రజల్లో ఆందోళన నెలకొంది. అందుకే.. అప్డేట్ చేసేందుకు గ్యాస్ ఏజెన్సీల చుట్టూరానే తిరుగుతున్నారు.

దాదాపు అన్ని గ్యాస్ ఏజెన్సీల దగ్గర ఇదే పరిస్థితి కనిపిస్తుంది. కేవైసీ అప్‌డేట్ చేయాలని చాలా మంది డీలర్ల దగ్గర క్యూ కడుతున్నారు. మరోవైపు.. ఈ స్కీం మహిళలకు మాత్రమే వర్తిస్తుందని ప్రచారం కూడా ఉంది. దీంతో తమ పేరు మీద ఉన్న గ్యాస్ సిలిండర్ కనెక్షన్‌ను తమ భార్య పేరు మీదకు మార్చాలంటూ కూడా పురుషులు క్యూ కడుతున్నారు. దీంతో క్యూలు గ్యాస్ ఏజెన్సీల దగ్గర పెరుగుతున్నాయి. అయితే గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు.. డీలర్ల వద్దకు వెళ్లాల్సిన పని లేకుండా.. ఆన్‌లైన్‌లోనే కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చు. ఇండేన్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్, భారత్ గ్యాస్ సంస్థలు ఆన్‌లైన్‌లోనే కేవైసీ అప్డేట్ చేసుకునే వెసులుబాటు కల్పించాయి. దీనిపై అవగాహన లేక ప్రజలు గ్యాస్ సంస్థల దగ్గర క్యూకడుతున్నారు. ఆన్‌లైన్‌లో ఈ ప్రాసెస్ ఎలాగో చూడండి. తొలుత %https://www.mylpg.in%/ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. హోం పేజీలో %Bharat Gas, HP Gas, Indane Gas% సిలిండర్ల ఫొటోలు కనిపిస్తాయి. మీ దగ్గర ఏ గ్యాస్ కనెక్షన్ ఉందో.. ఆ ఫొటోపై క్లిక్ చేయండి. అప్పుడు మరో పేజీ ఓపెన్ అవుతుంది. తర్వాత మీ వివరాలతో లాగిన్ అవ్వాలి. లాగిన్ అయ్యాక.. కేవైసీ అప్డేట్ చేశారో లేదో చెక్ చేయాలి. కేవైసీ అప్డేట్ లేకపోతే అప్లికేషన్ ఫాం డౌన్‌లోడ్ చేయాలి. అప్లికేషన్ ఫామ్ పూర్తి చేశాక.. ఏజెన్సీలో బయోమెట్రిక్‌తో కేవైసీ ప్రాసెస్ పూర్తి చేయొచ్చు.

# పని కంటే జీవితమే గొప్ప..



దిగ్గజ వ్యాపార వేత్త, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన మైక్రోసాఫ్ట్ కోఫౌండర్ బిల్ గేట్స్.. సెలవుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వీకెండ్ సెలవులపై బిల్ గేట్స్ తన అభిప్రాయాన్ని బ్లాగ్ పోస్టులో పంచుకున్నారు. తాను చిన్నప్పుడు ఎలా ఉండేది.. ఇప్పుడు తండ్రి అయ్యాక ఎలా మార్పు వచ్చింది అనేది చెప్పారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్.. వీకెంట్స్ గురించి కామెంట్స్ చేశారు. సంస్థలో పనిచేసే తొలినాళ్లలో వారాంతాల్లో సెలవులు తీసుకోవడం.. పనిచేయకుండా ఉండటం తనకు అస్సలు నచ్చేది కాదని.. అన్నారు. తండ్రయ్యాక మాత్రం తన అభిప్రాయం మారిపోయిందంట. ఈ విషయాన్ని స్వయంగా బిల్ గేట్స్ తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. 'నేను నా పిల్లల వయసులో ఉన్నప్పుడు సెలవులపై అంత ఆసక్తి ఉండేది కాదు. తండ్రిని అయ్యాకే నా అభిప్రాయం మారింది. పని కంటే జీవితం ఎంతో విలువైందని గ్రహించా.' అని బిల్ గేట్స్ తన బ్లాగ్ పోస్ట్‌లో తెలిపారు. తన పిల్లల ఎదుగుదల చూడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు బిల్ గేట్స్. గోల్ కీపర్స్ ఈవెంట్‌లో తన చిన్న కుమార్తె ఫోబ్‌తో తాను వేదిక పంచుకోవడం సంతోషం వేసిందన్నారు. ఈ సంవత్సరంలో జరిగిన ముఖ్యాంశాల్లో ఇది కూడా ఒకటని ఆయన చెప్పుకొచ్చారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ (పని- జీవితం సమతుల్యత) గురించి ప్రపంచ కుబేరుడు గేట్స్ మాట్లాడటం ఇదేం తొలిసారి కాదు. ఈ సంవత్సరం ఆరంభంలో అరిజోనా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న బిల్ గేట్స్.. విద్యార్థుల్ని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. 'జీవితాన్ని ఆస్వాదించడం కూడా మరిచిపోయేలా కష్టపడొద్దు. పని కంటే జీవితమే ఎంతో గొప్పది. ఈ విషయం తెలుసుకునేందుకు నాకు చాలానే సమయం పట్టింది. మీరు మాత్రం అంత సమయం వేచిచూడొద్దు. మీ బంధాల్ని బలపరుచుకునేందుకు.. విజయాన్ని పంచుకునేందుకు.. నష్టాల నుంచి కోలుకునేందుకు కొంత సమయం వెచ్చించండి.' అని విద్యార్థులకు సూచించారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే.. దేశంలోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని ఇటీవల ఇన్ఫోసిస్ కోఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్చలు కొనసాగుతున్న తరుణంలో బిల్ గేట్స్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బ్యాంకుల్లో డబ్బులు దాస్తున్నారా?

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా వరకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు దీర్ఘకాల టెన్యూర్లపై 8 నుంచి 9 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. మరి ఏ బ్యాంకు.. ఏ టెన్యూర్ డిపాజిట్‌పై ఎక్కువ వడ్డీ అందిస్తోంది. ఫుల్ లిస్ట్ ఇక్కడ చూద్దాం. మరి ఏ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. అప్పుడు 4 శాతంగా ఉన్న రెపో రేటు ఇప్పుడు 6.50 శాతానికి చేరింది. దీంతో ఇదే క్రమంలో అన్ని బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను పెంచుకుంటూ.. మరోవైపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచేశాయి. దీంతో చాలా



బ్యాంకుల్లో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఆకర్షణీయ స్థాయిలో ఉన్నాయి. ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయని చెప్పొచ్చు. వాటిల్లో మరి ఏయే టెన్యూర్ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో 8 శాతానికిపైగా వడ్డీ అందించి ఎఫ్‌డీల గురించి మనం ఇప్పుడు చూద్దాం. క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఏడాది టెన్యూర్ ఉన్న పై 7.15 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక 400 రోజుల వ్యవధి ఉన్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై అత్యధికంగా 7.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లు దీనిపై 8.10 శాతం వడ్డీ అందుకుంటున్నారు. సాధారణ ప్రజలతో పోలిస్తే వీరికి అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర ఎక్కువ వడ్డీ వస్తోంది. ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఒక సంవత్సరం వ్యవధి ఉన్న ఎఫ్‌డీపై 8.20 శాతం వడ్డీ వస్తోంది. స్పెషల్ టెన్యూర్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తోంది. 444 రోజుల టెన్యూర్ ఉన్న స్పెషల్ పై 8.50 శాతం వడ్డీ అందుతోంది. 888 రోజుల డిపాజిట్‌పై 8.25 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్ల వ్యవధి డిపాజిట్‌పై 7.25 శాతం వడ్డీ ఇస్తోంది బ్యాంకు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఒక ఏడాది వ్యవధి ఉన్న డిపాజిట్లపై 8 శాతం వడ్డీ వస్తోంది. 2 నుంచి 3 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 8.50 శాతం వడ్డీ వస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లు ఇక్కడ 9.10 శాతం వడ్డీ పొందుతున్నారు. 3-4 ఏళ్ల టెన్యూర్ డిపాజిట్లపై 8.85 శాతం వడ్డీ వస్తోంది. జనా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఏడాది వ్యవధి ఉన్న డిపాజిట్లపై 8 శాతం వడ్డీ అందిస్తోంది. 2 నుంచి 3 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 8.5 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లు 9 శాతం వడ్డీ అందుకుంటున్నారు. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు.. 12 నెలల వ్యవధి డిపాజిట్‌పై 8.25 శాతం వడ్డీ అందుకుంటున్నారు. ఇక 560 రోజుల వ్యవధి డిపాజిట్‌పై 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లు అత్యధికంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ అధికంగా అందుకుంటున్నారు.

# మళ్లీ పింక్ స్లిప్స్ షురూ.. వందల మంది ఉద్యోగుల్ని తీసేసిన పేటీఎం..




మళ్లీ లేఆఫ్స్ షురూ అయ్యాయి. 2022-23లో పెద్ద ఎత్తున టెక్ దిగ్గజ సంస్థలు ఉద్యోగుల్ని తీసేసిన సంగతి తెలిసిందే. చిన్న చిన్న స్టార్టప్స్ కూడా నిధుల కొరత ఎదుర్కొని ఉద్యోగుల్ని తీసేశాయి. ఇక ఇప్పుడు వ్యయ నియంత్రణలో భాగంగా.. పలు విభాగాల నుంచి దాదాపు 1000 మంది ఉద్యోగుల్ని పేటీఎం తొలగించింది. దిగ్గజ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ దాదాపు 1000 మంది ఉద్యోగుల్ని తొలగించింది. వ్యయ నియంత్రణ, వ్యాపార కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించడంలో భాగంగా.. వివిధ విభాగాల నుంచి ఉద్యోగుల్ని తీసేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. రిటైల్ లోన్ల జారీ తగ్గించుకోవడం.. యూపీఐ ప్లాట్‌ఫాంపై 'ఇప్పుడు కొనండి.. తర్వాత చెల్లించండి లోన్లను నిలిపి వేయడం వంటి పరిణామాలు చోటు చేసుకున్న తరుణంలో పేటీఎం నుంచి తొలగింపుల వార్త వచ్చింది.

వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించాలనే భారీ వ్యూహంలో ఉద్యోగుల తొలగింపు ఒక భాగం అని తెలిపాయి పేటీఎం వర్గాలు. భవిష్యత్తులో మరికొన్ని వ్యయ నియంత్రణ చర్యలు ఉంటాయని పేర్కొన్నాయి. గతేడాది వ్యవధిలో గణనీయ వృద్ధి నమోదు చేసిన రుణ విభాగం నుంచే అత్యధిక తొలగింపులు ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఉద్యోగులపై చేస్తున్న ఖర్చులో 10 నుంచి 15 శాతం వరకు తగ్గించుకోవాలని యోచిస్తోంది కంపెనీ. మరొకవైపు రూ. 50 వేల కంటే తక్కువ లోన్లను జారీ చేసే.. పేటీఎం పోస్ట్ పెయిడ్ విభాగాన్ని వెల్త్ మేనేజ్‌మెంట్‌గా మార్చే పనిలో ఉంది పేటీఎం. పోస్ట్ పెయిడ్ లోన్ ప్లాన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. డిసెంబర్ 7న కంపెనీ స్టాక్ ధర 20 శాతం పడిపోయిన సంగతి తెలిసిందే. మరోవైపు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్.. కొత్త కస్టమర్లను చేర్చుకునేందుకు వీల్లేదని గతేడాది రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల రెండు పేమెంట్ యాప్స్‌పై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. పేటీఎం గురించి స్పష్టత లేదు.

# దిగ్గజ బ్యాంకుల్లో టాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలు..

రిస్క్ తక్కువ ఉండే ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్లలో ఆదాయపు పన్ను శాఖ సెక్షన్ కింద మినహాయింపు ఉండే వాటిల్లో టాక్స్ సేవింగ్ ఎఫ్‌డీల గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. ఇవి ఐదేళ్ల లాకిన్ పీరియడ్‌తో ఉంటాయి. ఇక్కడ ప్రీమెచ్యూర్ విత్‌డ్రాయల్స్‌కు అనుమతి లేదు. ఇక్కడ ఇన్వెస్ట్‌మెంట్ వడ్డీపై పన్నులు వర్తిస్తాయి. ఆదాయపు పన్ను రిటర్న్ మీరు దాఖలు చేస్తున్నారా? అయితే టాక్స్ సేవింగ్ ఆప్షన్ల గురించి మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే. టాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఇందులో ముందు వరుసలో ఉంటాయి. లోయర్ టు మీడియం టాక్స్ బ్రాకెట్‌లో ఐదేళ్ల టాక్స్ సేవింగ్ బ్యాంక్‌లు ఉన్నాయి.వీటి వల్ల ప్రధాన ప్రయోజనాలు ఏంటంటే.. తక్కువ రిస్క్ ఉంటుంది. ఐదేళ్ల టెన్యూర్ ఉంది. ముందస్తు విత్‌డ్రాయల్‌కు పర్మిషన్ లేదు. ఇప్పుడు టాక్స్ సేవింగ్ ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న ప్రముఖ బ్యాంకుల గురించి తెలుసుకుందాం. ప్రైవేట్ రంగానికి చెందిన అతి పెద్ద బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఐదేళ్ల టాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తుంది. రెండో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకు.. ఐసీఐసీఐ బ్యాంకులో కూడా 5 సంవత్సరాల వ్యవధి ఉన్న పన్ను ఆదా వడ్డీ అమల్లో ఉంది.

# గడ్డకట్టే చలిలో గంటలపాటు



ఇటీవల భారీ వర్షాలు, వరదలతో అల్లాడిపోయిన హిమాచల్ ప్రదేశ్‌కు ప్రస్తుతం పర్యాటకుల తాకిడి తగిలింది. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా సెలవులు రావడంతో దేశంలోని పలు ప్రాంతాల నుంచి సిమ్లాకు జనం భారీగా తరలి వస్తున్నారు. దీంతో అటల్ టన్నెల్ గుండా 3 రోజుల్లోనే 55 వేల కంటే ఎక్కువ వాహనాలు ప్రవేశించినట్లు తెలిపాయి. గడ్డకట్టే చలిలో గంటలపాటు ట్రాఫిక్ జామ్. శీతాకాలం. పైగా సెలవుల సీజన్. దీంతో జనం మంచు కురిసే ప్రాంతాలకు వెళ్లేందుకు బాగా ఇష్టపడుతూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవులు రావడంతో పర్యాటకులు హిమాచల్ ప్రదేశ్ వైపు మళ్లుతున్నారు. దీంతో హిమాచల్ ప్రదేశ్‌కు పర్యాటకుల తాకిడి పెరిగింది. హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సిమ్లా, మనాలి, కులు, కసోల్ వంటి ప్రాంతాల్లో పర్యాటకుల వాహనాలతో రద్దీ నెలకొంది. కేవలం మూడు రోజుల్లోనే వేల సంఖ్యలో వాహనాలు సిమ్లాలోకి ప్రవేశించినట్లు అధికారులు వెల్లడించారు. గడ్డకట్టే చలిలో గంటల పాటు రోడ్లపై చిక్కుకుని పర్యాటకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మైనస్ 12 డిగ్రీల చలిలో అటల్ టన్నెల్ వద్ద రాకపోకలను పర్యవేక్షిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఇక ప్రపంచంలోనే అత్యంత పొడవైన రోహ్‌తంగ్‌లోని అటల్ సొరంగం గుండా 3 రోజుల్లో 55 వేల కంటే ఎక్కువ వాహనాలు సిమ్లాలోకి ప్రవేశించాయని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకూ గత 24 గంటల వ్యవధిలో 28,210 వాహనాలు అటల్ టన్నెల్ గుండా బయటికి వెళ్లినట్లు చెప్పారు. ఒక వైపు పొగమంచు, మరోవైపు వేల సంఖ్యలో పర్యాటకుల రాకతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ నెలకొంది. గంటల తరబడి రోడ్లపై వాహనాల్లోనే చిక్కుకుపోయి పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఒక్కసారిగా పర్యాటకుల తాకిడి భారీగా పెరగడంతో సిమ్లా పూర్తిగా సందడిగా మారింది. అక్కడి పార్కింగ్ ప్రాంతాలన్నీ పూర్తిగా నిండిపోవడంతో పర్యాటకులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. మరోవైపు కొత్త సంవత్సర వేడుకల కోసం ఈ వారంలో లక్షకు పైగా వాహనాలు సిమ్లాలోకి ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు ట్విటర్ వేదికగా స్పందించారు. హిమాచల్ ప్రదేశ్ వచ్చే పర్యాటకులకు ఆహ్వానం పలికారు. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో పర్యాటకుల వాహనాలు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌లో చిక్కుకున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. దీనిపై నెటిజన్లు ఫన్నీగా స్పందిస్తున్నారు. దీనిపై కొందరు నెటిజన్లు తమ అసహనం వ్యక్తం చేయగా.. మరికొంత మంది సరదాగా స్పందించారు. అటల్ టన్నెల్ వద్ద 5 గంటలుగా చిక్కుకుపోయామని.. ఒక నెటిజన్ ట్వీట్ చేయగా.. ఈ ట్రాఫిక్ జామ్ పూర్తి అయ్యేలోపు సెలవులు అయిపోతాయేమో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఒకవైపు.. ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో కొందరు ఆకతాయిలు చేస్తున్న చర్యలతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డుపై డోర్లు తెరిచి ఓ వ్యక్తి కారు నడుపుతుండగా.. మరికొందరు ఆ డోర్లకు వేలాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి చర్యలతో కారు అదుపు తప్పే ప్రమాదం ఉందని.. రోడ్లపై ఇలాంటి ప్రమాదకరమైన స్టంట్లు చేయొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# భార్యతో బలవంతంగా అసహజ శృంగారం.. వ్యాపారవేత్తకు తొమ్మిదేళ్ల జైలు శిక్ష

అతడు పట్టణంలో పేరుమోసిన ఓ వ్యాపారి. అయితేనేం అతడి ఆలోచనలు మాత్రం క్రూరమైనవి. పెళ్లైన కొద్ది రోజుల నుంచే భార్యకు నరకం చూపించారు. అతడో కామ పిశాచి కూడా. అసహ శృంగారానికి బలవంతం చేసి.. ఆమెను చిత్ర హింసలకు గురిచేశాడు. కొన్నాళ్లు పాటు భరించిన ఆమె.. ఇక తన వల్ల కాదని కూతుర్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. ఒంటరి మహిళగానే బతకాలని, భర్త నుంచి విడిపోవాలని నిర్ణయం తీసుకుని కోర్టులో కేసు వేసింది. అసహజ శృంగారానికి భార్యను బలవంతం చేసిన ఓ వ్యాపారవేత్తకు న్యాయస్థానం తొమ్మిదేళ్ల జైలు కఠిన కారాగార శిక్షను విధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి.. పెళ్లైనప్పటి నుంచి భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయడమే కాకుండా బలవంతంగా ఆమెతో అసహజ శృంగారానికి పాల్పడినట్టు ప్రాసిక్యూషన్ నిరూపించింది. కేసు వివరాల్లోకి వెళ్తే.. భిలాయ-దుర్గ్ జంట నగరాలకు చెందిన వ్యాపారవేత్తకు 2007లో వివాహమైంది. పెళ్లైన కొద్ది రోజులకే భార్యకు వేధింపులు మొదలయ్యాయి.

వీరికి ఓ పాప పుట్టినా మార్పు రాలేదు. అదనపు కట్నం కూడా తీసుకురావాలని ఇబ్బంది పెట్టాడు. కొన్నాళ్ల పాటు భరించిన ఆమె.. వేధింపులకు తాళలేక భర్త నుంచి విడిపోవాలని నిర్ణయించుకుంది. దీంతో తన కుమార్తెను తీసుకుని 2016లో పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం అదే ఏడాది మే 7న సుపేలా పోలీస్ స్టేషన్‌లో భర్తపై



పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో వ్యాపారవేత్తపై పోలీసులు.. ఐపీసీ సెక్షన్ 377 ప్రకారం అసహజ లైంగిక సంబంధం, సెక్షన్ 498 కింద భర్త, అతడి తల్లిదండ్రులపై వరకట్న వేధింపులు కేసు పెట్టారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో బాధితురాలని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసినట్టు వెల్లడయ్యింది. భర్తను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం.. 'నేర స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే నిందితులకు ప్రొబేషన్ ప్రయోజనం కల్పించడం సమర్థనీయం కాదు' అని ఉత్తర్వుల్లో కోర్టు పేర్కొంది. నిందితుడి నేరం సెక్షన్ 377 కిందకి వస్తుందని, ఇది శిక్షార్హమైందని వ్యాఖ్యానించింది. దీనికి అదనంగా ఒక సంవత్సరం శిక్ష విధించింది. మొత్తం 9 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించిన కోర్టు... రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని సూచించింది. ఇదే ఆరోపణపై అతడి తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి 10 నెలల జైలు శిక్షను ఖరారుచేసింది

# ఉగ్రవాదులను ఏరివేసేందుకు సైన్యం వేట..





జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు పెరిగిపోతుండటంతో ఇండియన్ ఆర్మీ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే కాశ్మీర్ లోయలో దాగి ఉన్న ఉగ్రవాదుల కోసం వేటను తీవ్రం చేసింది. ఈ క్రమంలోనే క్షేత్ర స్థాయికి ఆర్మీ చీఫ్ వెళ్లనున్నారు. స్వయంగా రంగంలోకి దిగి ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఉగ్రవాదులు రెచ్చిపోవడంతో పలువురు జవాన్లు అమరులు అయ్యారు.

భారత భూభాగంలో భారత సైనికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల నలుగురు జవాన్లు అమరులైన ఘటనతో మరింత అప్రమత్తమైన ఇండియన్ ఆర్మీ.. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తోంది. డిసెంబర్ 21 వ తేదీన రాజౌరీలో జరిగిన ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకునేందుకు చేపట్టిన గాలింపు ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాజౌరీ - పూంఛ్ సెక్టార్‌లలో కొనసాగుతున్న ఉగ్రకార్యకలాపాలపై భారత సైన్యం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్వయంగా సోమవారం కాశ్మీర్ చేరుకుని సమీక్ష నిర్వహించనున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ-పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా ఇండియన్ ఆర్మీ గాలింపు చేపట్టింది. దీనికోసం ఉగ్రవాదుల మధ్య కనెక్షన్లు ఉండకూడదని ఇవాళ మూడో రోజు కూడా ఇంటర్నెట్ సేవలను బంద్ చేశారు. మరోవైపు.. ఇక్కడ కూంబింగ్ ఆపరేషన్లను కూడా సైన్యం ముమ్మరం చేసింది. ముఖ్యంగా ఇటీవల సైనిక వాహనాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దేరా కి గలీ, బాఫియాజ్ ప్రాంతాలపై భద్రతా దళాలు కీలకంగా దృష్టి సారించాయి. ఇటీవల పూంఛ్ జిల్లాలోని దేరా కి గలీ, బాఫియాజ్ ప్రాంతంలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై నలుగురైదుగురు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు భారత జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతంలో ముగ్గురు పౌరులు సైనిక కస్టడీలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన ఇండియన్ ఆర్మీ.. అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దీనికి బాధ్యతగా కొందరు అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. సైన్యం చేపట్టిన దర్యాప్తు 72 గంటల్లో పూర్తికావాల్సి ఉంది. ఇక ఉగ్రదాడిలో మరణించిన సైనికులు వీరేంద్ర సింగ్, గౌతమ్ కుమార్ భౌతికకాయాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ నివాళులు అర్పించారు. ఇటీవల రెండు సైనిక వాహనాలపై ఉగ్రదాడి జరిగి.. నలుగురు జవాన్లు అమరులైన రాజౌరీ సెక్టార్‌లో సోమవారం ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే పర్యటించనున్నారు. ఈ ప్రాంతంలో సైన్యం చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల తీరును ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించను న్నారు. ఈ క్రమంలోనే ఉగ్రదాడిలో మృతి చెందిన సైనికులకు ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే నివాళి అర్పించనున్నారు. ఇక జమ్మూలోని నగ్రోటలో ఆర్మీ వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో ఆర్మీ చీఫ్ సమీక్ష జరపనున్నారు. ఏడాది వ్యవధిలోనే ఇక్కడ జరిగిన దాడుల్లో దాదాపు డజను మందికిపైగా సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్, మేజర్ స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

